సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
గురువారం 12 మార్చి 2026

## టీనేజ్ ప్రెగ్నెన్సీ పై అవగాహన కార్యక్రమాలు.



**గోరంట్ల మార్చి 11 సీమ వార్త.:**సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు టీనేజి ప్రెస్నెన్సిపై అవగాహన కార్యక్రమం మరియు మహిళాదినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల మండలంలోని మందలపల్లి ,పుట్టు గుండ్లపల్లి తండా అంగన్వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ మంజుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు, తల్లులు, భర్తలు, ఇతరులు, మరియు అంగన్వాడి కార్యకర్తలు అరుణ. లక్షిట పాలమ్మీ మహిళా పోలీస్ మానస తదితరులు పాల్గొన్నారు.

# "షుగర్".. జనానికి "డర్"!

.....పెరుగుతున్న సుగర్ వ్యాధి గ్రస్తులు

భయపెట్టి జేబులు కలిచేస్తున్న డాక్టర్లు

జెనరల్ పనిచేయవనే దుష్ప్రచారం చేస్తున్న మందుల దుకాణాల వారు

నెలకు వేలాది రూపాయలు ఖర్చుచేయలేక వ్యాధిని నిర్లక్ష్యం చేస్తున్న పేదలు

వ్యాధినిరోధకత క్షీణించి తగ్గుమొహం పట్టని రోగాలు

యాంటీబయోటిక్ మందులు వాడితే జరిగేది ఇదే!

అవగాహన లేమితో డాక్టర్ సలహాలేకుండా రోగులు వాడుతున్న ప్రమాదకర మందులు

యాంటీబయోటిక్ నిరోధకతపై అలర్ట్

వాతావరణంలో, ఆహారంలో పెరిగిన రసాయనాలు

ఫలితంగా గతంలో సులువుగా నయం అయ్యే వ్యాధులు ఇప్పుడు ప్రాణాంతకం

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కనీసం రోజు ఒకరికి కాలు తొలగింపు

( అనంతపురం జిల్లా ప్రతినిధి--సీమవార్థ) :

వాతావరణంలో మార్పులు, మారిన ఆహారపు అలవాట్ల పుణ్యమా అని కొత్తకొత్త రోగాలు మనిషిని పీడిస్తున్నాయి.కాగా గత దశాబ్ద కాలంగా చక్కెర వ్యాధి మెజార్టీ రోగగ్రస్తులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ వ్యాధి సోకిన అనంతరం మనిషిలో రోగనిరోధక శక్తి క్షీణించడం..బరువు తగ్గడం,.తినడంలో కొంత అలస్యం జరిగినా కళ్ళు తిరిగి కింద పడిపోవడం లాంటి అనర్థాలు జరుగుతున్నాయి.అంతేగాక కాలంతో పాటు మనిషి జీవనపోరాతంలో భాగంగా ఇష్టారాజ్యంగా బయట తిరిగే అవకాశం ఈ రోగికి ఉండదు. మార్గమధ్యలో చిన్నగాయం అయినా అది మానిపోవడం చాలా కష్టం. ఎన్ని మందులు వాడినా నయం అయ్యేందుకు చాలా కాలం పడుతుంది. అయితే ఇందుకోసం వాడే మందులు, సుగర్ నియంత్రణకు - మిగతా3లో






## రాజ్య పర్యటన లో "రాజు".



**.... చిన్న మెసేజ్ ఇవ్వండి... 24 గంటలూ మీ సేవకుడిగా మా తలుపులు తెరిచే ఉంటాయి.**

**.....గ్రామాలలో తాగునీటి సమస్యపై ఆకస్మిక పర్యటన చేసిన....టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు .**

## ముస్లిం లతో.... అలిమినేని అలింగణం..!!

.....ప్రజావేదికలో ఇఫ్తార్ విందు వేలాదిగా హాజరైన ముస్లిం సోదరులు.

--ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని





## నాడు బటన్ నొక్కేపాలన... నేడు పీక నొక్కే పాలన

**...యర్రపల్లి గ్రామంలో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం.**


**ఫ్రీ కరెంట్ ఏది, కొత్త పెన్షన్లు ఏవి, హౌసింగ్ ఏది... కూటమిపాలన మాటలు గారడే.**

**పాల్గొని ప్రజలతో మమేకమైన.... మాజీమంత్రి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్**

**గోరంట్ల మార్చి 11 సీమ వార్త.**

గోరంట్ల మండల కేంద్రంలోని నార్సింపల్లి పంచాయతీ యర్రపల్లి గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఏ లోటు లేకుండా ప్రతి కుటుంబానికి ప్రతి ఏడాది సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు, ఇప్పుడున్న ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య పెట్టే విధంగా లేనిపోని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను తీవ్రంగా అన్యాయం - మిగతా3లో





# ఆడపిల్లే సమాజానికి శక్తి, ఇంటికి వెలుగు.

.....గోరంట్ల లో భేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమం.

.... ఐదు కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన సూపర్వైజర్ నాగరాణి.

**గోరంట్ల మార్చి 11 సీమ వార్త.:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20 రోజుల కార్యక్రమం లో భాగంగా సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశానుసారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణం లోని రాజీవ్ కాలనీ, ముస్లిం ఏరియా, చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల 1 , శివాలయం వీధి అంగన్వాడి కేంద్రాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించి ఈరోజు అంశం లో భాగంగ భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఆడబిడ్డను కాపాడటం మరియు చదివించడం. మన సమాజంలో ఒకప్పుడు ఆడపిల్ల పుట్టిందంటే కొందరు బాధపడే పరిస్థితి ఉండేది. కానీ నిజానికి ఆడపిల్ల ఒక కుటుంబానికి వెలుగు, సమాజానికి శక్తి. ఒక అమ్మాయి చదివితే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని మన పెద్దలు చెప్పారు.

**"బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన కారణాలు:**

ఆడపిల్లల పట్ల వివక్ష తగ్గించడం.
బాలికల విద్యను ప్రోత్సహించడం.
బాల్య వివాహాలను నివారించడం.
సమాన హక్కులు కల్పించడం.
ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి ఒక సందేశం ఇస్తున్నారు: ఆడపిల్లను కాపాడండి.
ఆడపిల్లను చదివించండి.ఆడపిల్లకు సమాన అవకాశాలు ఇవ్వండి.

ఈరోజు మన దేశంలో చాలా మంది మహిళలు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులు గా ఎదుగుతున్నారు. ఇది విద్య వల్లే సాధ్యమైంది.

ఒక అమ్మాయి చదివితే:
ఆమె తన జీవితాన్ని స్వయం గా నిర్మించుకుంటుంది
కుటుంబాన్ని బాగా చూసుకుంటుంది
సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది
కాబట్టి మనందరం కలిసి ఒక మాట చెప్పాలి:
"ఆడపిల్ల బలహీనురాలు కాదుడ ఆమె శక్తి!"
"బేటీ బచావో బేటీ పడావో" మన అందరి బాధ్యత.
చివరిగా నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే
ప్రతి ఇంట్లో ఆడపిల్ల పుట్టినప్పుడు ఆనందంగా స్వాగతిద్దాం ప్రతి ఆడపిల్లను చదివించి గొప్ప స్థాయికి తీసుకెళ్లుదాం
అప్పుడు మాత్రమే మన సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి , మహిళా సంరక్షణ కార్యదర్శి కాంచన , అంగన్వాడి కార్యకర్తలు మనోహరమ్మ , లక్ష్మి,జ్యోతి,నిర్మల, గంగరత్న,గాయత్రి,నూర్జహాన్ పాల్గొన్నారు.







# అంబరాన్నంటిన అహుడా చైర్మన్ జన్మదిన వేడుకలు






- హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు
- సామాజిక సేవా కార్యక్రమాలు

**అనంతపురం , మార్చి 11( సీమ వార్త):** జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుదా చైర్మన్ టి.సి.వరుణ్ జన్మదిన వేడుకలు నగరంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.సంబరాలు అంబరాన్ని అంటే విధంగా పార్టీ నాయకులు, అభిమానులు, బంధువులు ,కుటుంబసభ్యుల మధ్య ఆనందాన్ని పంచుకుంటూ ఆప్యాయంగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పుకుంటూ జరిగిన సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బుధవారం ఆయన జన్మదినం కాక ఉదయ్ నుండి ఆయన శుభాకాంక్షలు చెప్పేందుకు జనం ఎగబడ్డారు.అందరిని ప్రేమగా పలకరిస్తూ అభిమానుల ఆనందాన్ని టి.సి.వరుణ్ పంచుకున్నారు. కాగా వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ,జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు చాలామంది హాజరై వరుణ్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. కాగా అనంతపురం పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు మీనాక్షి సమ్మిళిత అందుల హాస్టల్ నందు ఉన్న సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, పెద్దలు రమణ,జనసేన జిల్లా కార్యదర్శి రాపా ధనుంజయ, విజయలక్ష్మి, జనసేన నాయకులు జగదీష్, తేజ రాయల్, అనసూయ, విశ్వ నాథ్, సంపత్, ఇస్మాయిల్, లక్ష్మీనారాయణ, కృష్ణ, ఆర్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బళ్లారిలో బాలికలకు హెచ్ పి వి టీకాలు వేయు కార్యక్రమం ప్రారంభం: 9-14 సంవత్సరాల పిల్లలకు ఉచిత టీకా

**బళ్లారి, మార్చి 11 సీమ వార్త:** గర్భాశయ క్యాన్సర్‌ను నివారించే లక్ష్యంతో 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలకు టీకాలు వేయడానికి ప్రత్యేక ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. నగరంలోని జిల్లా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ హరిస్ సుమెర్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ పి వి టీకా గురించి సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ టీకాను అన్ని రకాల పరీక్షల తర్వాత మాత్రమే ఇస్తున్నారు. నూటికి నూరు శాతం సురక్షితమైన టీకా అని దీనివల్ల బాలికలకు ఎటువంటి సమస్యలు తలెత్తవని చెప్పారు. సాధారణ టీకాల మాదిరిగానే, కొంతమందికి స్వల్ప జ్వరం రావచ్చు, కానీ ఎటువంటి తీవ్రమైన దుష్ప్రభావాలు లేవని ఆయన అన్నారు. ఈ టీకాను భారత ప్రభుత్వం 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలకు ఇస్తున్నదని, కే ఎం ఆర్ సి నిధులతో జిల్లాలోని 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు టీకాలు వేయాలని యోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ టీకాను ఒక్కసారి మాత్రమే ఇస్తారు మరియు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న తర్వాత టీకా సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. జిల్లా వ్యాప్తంగా టీకాలు వేయడానికి దాదాపు 18 వేల మంది పిల్లలను గుర్తించామని జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ యల్లా రమేష్ బాబు తెలిపారు. భారత ప్రభుత్వం నుండి ఇప్పటికే 6 వేల మంది టీకాలు అందాయని, మరిన్ని టీకాలు దశలవారీగా అందుతాయని ఆయన అన్నారు. ఈ ప్రచారం రాబోయే మూడు నెలల పాటు జరుగుతుందని ఆయన అన్నారు. భారత కుటుంబ నియంత్రణ సంఘం మేనేజర్ డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ, మార్కెట్లో హెచ్ పి వి వ్యాక్సిన్ ధర దాదాపు రూ. 4 వేలు ఉందని, మా సంస్థలో 256 మందికి రూ. 1500 తగ్గింపుతో టీకాలు వేయించామని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు దీన్ని ఉచితంగా అందించడం సంతోషకరమైన విషయం, మరియు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.టీకాలు వేసిన పిల్లలు నవ్య మరియు నేహా మాట్లాడుతూ, మన భద్రత కోసం టీకాలు వేయించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. జిల్లాలో మొదటి టీకా వేసుకునే అవకాశం లభించడం సంతోషకరమైన విషయం. 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలందరూ ఈ టీకా వేయించుకోవాలని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా సర్జన్ డాక్టర్ ఎన్. బసారెడ్డి మరియు ఇతర ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని తాలూకా ఆసుపత్రులు మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఈ వ్యాక్సిన్ ఇస్తున్నారు మరియు పిల్లలు తమ తల్లిదండ్రులతో వచ్చి టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.

## గల్ఫ్ యుద్ధంతో తలెత్తిన చమురు సమస్య....

పార్లమెంటులో సమగ్ర చర్చకు ఎం పి సయ్యద్ నాసిర్ హుస్సేన్ డిమాండ్

**బళ్లారి, మార్చి 11సీమవార్త:** రాజ్యసభ సభ్యుడు, AICC ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ నాసిర్ హుస్సేన్ LPG, ఇంధనం మరియు ఇతర ముఖ్యమైన వస్తువుల కొరతపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యను ప్రశ్నించారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న వివాదం ఇప్పటికే ఇంధన సరఫరాను ప్రభావితం చేసే సంకేతాలను చూపుతోంది. ఎల్ పి జి, ఇంధనం, పెట్రోల్ , డీజిల్ ముఖ్యమైన అవసరాల కొరత ఉంది. ధరల పెరుగుదల అవకాశం ఉన్నందున ఇది తీవ్రమైన సమస్య. సరఫరా హెచ్చుతగ్గులను నిర్వహించడానికి ప్రస్తుత నిల్వలను ఉపయోగించడం ప్రారంభిస్తే, అవి దేశ డిమాండ్‌ను తీర్చడానికి ఎంతకాలం సరిపోతాయో ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనాలి. యుద్ధం కొనసాగితే, ఎలాంటి అత్యవసర ప్రణాళికలు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. అట్టడుగు స్థాయిలో ఒత్తిడికి సంబంధించిన మొదటి సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో ఎల్పిజి ధరలు పెరుగుతున్నాయని నివేదికలు వస్తున్నాయి. హోటళ్ళు , రెస్టారెంట్లు గ్యాస్ సిలిండర్ సమస్యను ఎదుర్కొంటున్నాయి కొరతకు భయపడి ప్రజలు గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడంప్రారంభించారు. యుద్ధం అనేక దేశాలకు వ్యాపించింది. ఆగిపోయే స్పష్టమైన సంకేతాలు కనిపించడం లేదు. దీని వల్ల ఇంధన కొరత పెరిగే అవకాశం ఉంది. ఇది నిత్యావసర వస్తువుల ధరలు, ధరల పెరుగుదల మరియు ప్రజల దైనందిన జీవితాలపై ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఈ అంశంపై పార్లమెంటులో పూర్తి మరియు బహిరంగ చర్చ జరగాలని ఆయన ప్రకటనలో కోరారు.



## టీనేజ్ ప్రెగ్నెన్సీ పై అవగాహన కార్యక్రమాలు.




**గోరంట్ల మార్చి 11 సీమ వార్త.:**సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు టీనేజి ప్రెన్నెన్నిపై అవగాహన కార్యక్రమం మరియు మహిళాదినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల మండలంలోని మందలపల్లి ,పుట్టు గుండ్లపల్లి తండా అంగన్వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ మంజుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు, తల్లులు, భర్తలు, ఇతరులు, మరియు అంగన్వాడి కార్యకర్తలు అరుణ. లక్షిట పాలమ్మీ మహిళా పోలీస్ మానస తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబల్లి లో... వైసీపీలో చేరిన టిడిపి శ్రేణులు.

... మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ సమక్షంలో పార్టీలో చేరిక, స్వాగతిస్తూ కండువాలు వేసిన వైనం.



**గోరంట్ల మార్చి 11 సీమ వార్త. :** మండలంలోని నార్సింపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీ శ్రీ చరణ్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో నిర్వహించిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమాల సందర్భంగా గ్రామానికి చెందిన 8 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో ఆ కుటుంబాలకు స్వాగతిస్తూ పార్టీ కండువాలు వేసి జిల్లా అధ్యక్షురాలు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్, పట్టణ అధ్యక్షులు మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ రాజారెడ్డి, బూదిలి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వారోత్సవాలు : వైజ్ఞానిక ప్రదర్శనలతో అలరించిన తనకల్లు విద్యార్థులు.




**తనకల్లు మార్చి 11 సీమ వార్త న్యూస్.:**భారతీయ కీర్తి కెరటం నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ విజ్ఞాన వారోత్సవాలు శ్రీ సత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి వివిధ రకాల పోటీలు, కార్యక్రమాలు నిర్వహించగా, ఈ కార్యక్రమాల్లో తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు భాస్కర్, జునైద్ ఆధ్వర్యంలో విజ్ఞాన వారోత్సవాల్లో తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి గెలుపొందారు.గెలుపొందిన 7 వ తరగతి విద్యార్థినులైన తనూజ, సాదియాకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## కుడితిని పారిశ్రామిక ప్రాంతంలో నిరసన తెలుపుతున్న రైతుల అరెస్టు



**బళ్లారి, మార్చి 11 సీమ వార్త:** తాలూకాలోని కుడితిని సమీపంలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి లక్ష్మీ మిట్టల్ కంపెనీ స్వాధీనం చేసుకున్న 200 ఎకరాల భూమిని బదిలీ చేయడాన్ని నిరసిస్తూ, భూ బాధితుల పోరాట సమితి, ప్రాంత రైతు సంఘం, సిఐటియు, కన్నడ సంఘ సంస్థల సంయుక్త కమిటీ కార్యకర్తల్ని, నాయకుల్ని పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.
జిందాల్ సంస్థ వారు బుధవారం నాడు పోలీసుల భద్రతతో భూసార పరీక్షల కోసం వస్తుందని తెలుసుకున్న రైతులు భారీగా పరిశ్రమల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వారి భూముల వద్దకు చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ మంగళవారం సాయంత్రం నుండి పారిశ్రామిక ప్రాంతంలో నిరసన కొనసాగుతోంది. రాత్రంతా రైతులు అక్కడే ఉన్నారు. పోలీసులు ధర్నాలు చేసుకోవచ్చని కానీ ఎవరి కార్యకలాపాలకు అడ్డు చెప్పకూడదని అంతరాయం కలిగించవద్దని సర్ది చెప్పారు. కానీ జిందాల్ సంస్థ ఇక్కడ పరిశ్రమలను స్థాపించడానికి భూసార పరీక్షలు నిర్వహించడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని నిరసనకారులు తెలపగా పోలీసులు అందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో రైతులు, పోలీసుల మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగింది. దీంతో పోలీసులు వాహనాలు తెప్పించి వారిని అరెస్టు చేసి బళ్లారి డిఎఆర్ గ్రౌండ్‌కు తరలించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఈ సందర్భంలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెదరాంపల్లి గ్రామంలో చిరుత పులి సంచారం ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసు, అటవీ శాఖ అధికారులు.....




**నంబులపూలకుంట: మార్చి11 (సీమ వార్త ):**నంబులపూలకుంట మండలం పెదరాంపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మండల ఎస్సై కృష్ణమూర్తి తమ సిబ్బందితో, అటవీశాఖ అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.గ్రామ ప్రజలు భయాందోళనకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బయటకు ఒంటరిగా వెళ్లకుండా ఉండాలని, చిన్నపిల్లలను మరియు పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. అటవీశాఖ సిబ్బంది గ్రామ పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ చిరుత పులి కదలికలపై నిఘా పెంచారు. ఎవరైనా చిరుత పులిని గమనించినట్లయితే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు సూచించారు. అధికారులు గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## లబ్ధిదారులకు ఇంటి పట్టాలు రద్దు చేస్తాం..


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

**గాండ్లపెంట, మార్చి 11 సీమవార్త:** ఇంతవరకు గృహ నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారుల ఇంటి పట్టాలను రద్దు చేస్తామని ఎంపీడీవో రామకృష్ణ హెచ్చరించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు బుధవారం సాయంత్రం గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గాండ్లపెంట సమీపంలోని లేఔట్ నందు 48 మంది ఇంతవరకు నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. వీరంతా వెంటనే గృహ నిర్మాణాలు చేపట్టాలన్నారు. అలా గృహ నిర్మాణాలు చేపట్టని యెడల వారి ఇంటి పట్టాలను రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. కావున లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలను ప్రారంభించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బాబురావు, హౌసింగ్ ఏఈ రఫీ, సీనియర్ సహాయకులు జాఫర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వారోత్సవాలలో ప్రతిభ చాటిన విద్యార్థినులు



జిల్లా విద్యాధికారులచేత బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

**గాండ్లపెంట, మార్చి 11 సీమవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని కొత్తచెరువు నందు బుధవారం నిర్వహించిన విజ్ఞాన వారోత్సవాల్లో గాండ్ల పెంట మండలానికి చెందిన పలువురు విద్యార్థినులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గజ్జలవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థినీ లకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో ఇక్కడ విద్యార్థినీలు తమ ప్రతిభను కనబరిచారు. అనంతరం జిల్లా విద్యాధికారుల చేత ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ముఖ్యంగా మండలంలోని గజ్జలవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాల కు చెందిన భవ్య శ్రీ, నిశ్చితా లు వ్యాసరచన పోటీల్లోనూ, అలాగే డ్రాయింగ్ పోటీల్లో కుందన, ప్రియాంకలు గెలుపొందారు. ఉపాధ్యాయ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఇదే పాఠశాలకు చెందిన షబ్బీర్ భాష గెలుపొందినట్లు మండల విద్యాధికారి కృష్ణ నాయక్ తెలియజేశారు. అనంతరం గెలుపొందిన వారికి మెమెంటోలతో పాటు, ప్రశంసా పత్రాలను జిల్లా విద్యాధికారులు అందజేశారు. జిల్లాస్థాయి నందు నిర్వహించిన విజ్ఞాన వారోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థినులకు ఎంఈఓ 2 శ్రీనివాసులు, మండలంలోని ఉపాధ్యాయులు ప్రశంసిస్తున్నారు.

## బళ్లారిలో డిప్లొమా విద్యార్థి ఆత్మహత్య..! కళాశాలలో విద్యార్థుల ఆగ్రహం



**బళ్లారి మార్చి11సీమవార్త:** నగరంలోని సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కళాశాల విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. గుగ్గరహట్టి నివాసి అరవింద్ (విద్యార్థి) మృతి చెందాడు, దీనికి కళాశాలలో జరిగిన ఒక సంఘటన కారణమని ఆరోపణలు ఉన్నాయి. సమాచారం ప్రకారం, నిన్న కళాశాలలో విద్యార్థుల మధ్య చిన్న గొడవ జరిగింది. ఈ సమయంలో, కళాశాల ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి (హెచ్ ఓ డి) అరవింద్‌ను మందలించి అతని తల్లిదండ్రులను కళాశాలకు పిలిపించారని చెబుతున్నారు. “ఇలాంటి గందరగోళం సృష్టించే విద్యార్థులను కళాశాలలో ఉంచకూడదు, ఇదే చివరి హెచ్చరిక“ అని ఆయన అతన్ని పంపించివేసినట్లు సమాచారం.

ఈ సంఘటనతో మనస్తాపం చెందిన అరవింద్ నిన్న రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతున్నారు. ఈరోజు కళాశాలలో నివాళు లర్పించిన సమావేశం తర్వాత, విద్యార్థులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వారు కుర్చీలు, బల్లలు సహా కొన్ని వస్తువులను పగలగొట్టి, పరిపాలనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే, బ్రూస్ పెట్ పోలీస్ స్టేషన్ నుండి ఒక పోలీసు బృందం సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని అదుపులోకి తెచ్చి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళా అభివృద్ధి & శిశు సంక్షేమ శాఖలో తప్పుడు నివేదికల వ్యవహారం

- రీజినల్ జాయింట్ డైరెక్టర్‌కు ఈరోజే రెండవ రిమైండర్ మెయిల్ పంపిన సాకే వినయ్ కుమార్.

- తప్పుడు ఎండార్స్‌మెంట్‌పై తక్షణ విచారణ, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.

**ధర్మవరం మార్చి 11, సీమ వార్త :** శ్రీ సత్యసాయి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో జరిగిన తప్పుడు నివేదికలు మరియు విధి ఉల్లంఘనల వ్యవహారంపై కర్నూలు ప్రాంత రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి రోహిణి కి ఈరోజు రెండవ రిమైండర్ ఈమెయిల్ పంపినట్లు బహుజన్ సమాజ్ పార్టీ ఉపాధ్యక్షుడు మరియు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ మీడియాకు తెలిపారు.తాను ఇచ్చిన ప్రజా ఫిర్యాదుకు సంబంధించి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ప్రమీల ఉన్నతాధికారులకు పంపిన నివేదికలో వాస్తవాలను వక్రీకరించి తప్పుడు సమాచారం సమర్పించినట్లు ఆయన ఆరోపించారు.ఆ నివేదికలో తాను చెన్నేకొత్తపల్లి, ధర్మవరం, హిందూపూర్ మరియు ఓబులదేవరచెరువు సమగ్ర శిశు అభివృద్ధి సేవల కార్యాలయాలను వ్యక్తిగతంగా సందర్శించి రికార్డులు మరియు బిల్లులు పరిశీలించి అనంతరం తన ఫిర్యాదును ఉపసంహరించుకున్నట్లు పేర్కొనడం పూర్తిగా అసత్యమని ఆయన స్పష్టం చేశారు.వాస్తవానికి తాను పుట్టపర్తి బాలల అభివృద్ధి ప్రాజెక్టు కార్యాలయాన్ని మాత్రమే సందర్శించి ఒక నిర్దిష్ట రికార్డును పరిశీలించి దానికి సంబంధించిన ఫోటోలు సాక్ష్యాలుగా తీసుకున్నానని తెలిపారు. ఇతర కార్యాలయాలను తాను ఎక్కడా సందర్శించలేదని మరియు ఎప్పుడూ తన ఫిర్యాదును ఉపసంహరించుకోలేదని పేర్కొన్నారు.ఈ విషయంపై ఫిబ్రవరి 28న ఇప్పటికే రీజినల్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోగా చర్యల వివరాలు తెలియజేయలేదని ఆయన అన్నారు. సంబంధిత అధికారి సమర్పించిన నివేదిక పూర్తిగా వాస్తవాలను వక్రీకరించి ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించేలా ఉందని ఆయన పేర్కొన్నారు.




తప్పుడు సమాచారం ఆధారంగా ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలో ఫిర్యాదును మూసివేయడం ప్రభుత్వ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసే చర్య మాత్రమే కాకుండా చట్టపరంగా కూడా తీవ్రమైన తప్పిదమని ఆయన తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు అధికారిక సమాచారం సమర్పించేటప్పుడు నిజాయితీ మరియు పారదర్శకత పాటించాల్సిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాలు 1964 ప్రకారం ఉందని ఆయన గుర్తు చేశారు. అలాగే తప్పుడు నివేదికలు సమర్పించడం మరియు ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించడం ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ వర్గీకరణ, నియంత్రణ మరియు అప్పీల్ నియమాలు 1991 ప్రకారం క్రమశిక్షణాత్మక చర్యలకు కారణమవుతుందని తెలిపారు. అదేవిధంగా అధికారిక రికార్డులను తప్పుడు విధంగా తయారు చేయడం లేదా వాస్తవాలను వక్రీకరించడం వంటి చర్యలు భారతీయ న్యాయ సంహిత ప్రకారం కూడా శిక్షార్హమైన నేరాలుగా పరిగణించబడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో తప్పుడు సమాచారం చేర్చడం, నకిలీ పత్రాలు సృష్టించడం లేదా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించేలా తప్పుడు నివేదికలు సమర్పించడం వంటి చర్యలు నకిలీ పత్రాలు తయారు చేయడం, తప్పుడు రికార్డులు సృష్టించడం మరియు మోసపూరిత సమాచారాన్ని ఉపయోగించడం వంటి నేరాల కింద పరిగణించబడే అవకాశముందని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారిపై తక్షణమే శాఖాపరమైన విచారణ ప్రారంభించాలని, తప్పుడు నివేదిక సమర్పించినందుకు వివరణ కోరుతూ నోటీసు జారీ చేయాలని మరియు అవసరమైన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. అలాగే తన ఫిర్యాదుపై తీసుకున్న చర్యల వివరాలను తెలియజేయాలని కూడా అభ్యర్థించినట్లు చెప్పారు. సమంజసమైన కాలవ్యవధిలో ఈ విషయంపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి అధికారిక విచారణ కోరాల్సి వస్తుందని సాకే వినయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత మరియు న్యాయం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెంచిన గ్యాస్ ధరలతో సామాన్యులపై పెనుబారం..

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.

**ధర్మవరం మార్చి 11, సీమ వార్త;** పెంచిన గ్యాస్ ధరలతో సామాన్యులపై పెను భారం మోపడం తగదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా సిలిండర్లను మోస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, పెంచిన గ్యాస్ ధరలను ప్రభుత్వమే భరించాలని, గతంలో వైయస్సార్ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు మహిళల పై భారం పడకుండా ఆదుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని నారా లోకేష్ హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఎందుకు ధరలు తగ్గించలేకపోతున్నారని వారు మరోసారి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై 14.2 కేజీల సిలిండర్ల పై 60 రూపాయలు పెరగడం జరిగిందన్నారు. అలాగే కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలు పెంచడం దారుణం అన్నారు. ప్రస్తుతం యుద్ధం పరిస్థితుల్లో నేపథ్యంగా గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారు గుర్తు చేశారు. గృహ వినియోగదారులు మళ్లీ సిలిండర్ బుక్ చేయాలంటే 21 రోజులు వరకు బుకింగ్ లేకపోవడం దారుణం అని తెలిపారు. ప్రజల కష్టాలు చంద్రబాబుకు నిజంగా తెలిస్తే పెంచిన గ్యాస్ ధరలను ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ప్రభుత్వం ప్రజా క్షేత్రములో తగిన మూల్యం చెల్లించుకొక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్ రెడ్డి , నీలూరి ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చశీదమూరి నారాయణరెడ్డి, కత్తే పెద్దన్న ,కౌన్సిలర్లు బోయ రమాదేవి, కత్తే ఆదిలక్ష్మి, సబేహా, పద్మజా, సునీత తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 13న బహిరంగ సభ సమావేశం - ఎంపీడీవో వెంకటేశు



**ధర్మవరం రూరల్ మార్చి 11 (సీమవార్త):** మార్చి నెల 13వ తేదీన 19వ విడత సామాజిక తనిఖీ నిర్వహణలో భాగంగా బహిరంగ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రజావేదిక బహిరంగ సభను ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 01.4.2024 నుండి 31. 3. 2025 మధ్యకాలంలో ధర్మవరం మండలంలో జరిగిన వివిధ పనులకు12.1.26 నుండి ఈనెల 12వ తేదీ నుండి2.3.26 వరకు సామాజిక తనిఖీ బృందములు అన్ని గ్రామ పంచాయతీలలో తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సభలో సామాజిక తనిఖీ ద్వారా గుర్తించిన అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ ప్రజా వేదిక బహిరంగ సభకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారీ, వెలుగు పంచాయతీ, ఇంజనీరింగ్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ సిబ్బంది, ఎస్ఎస్సి ఏ ఏ ఈ, ఉపాధి హామీ శ్రామికులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.


## వంట గ్యాస్ ల కొరత రాకుండా చూసుకోండి -తహసిల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం మార్చి 11 సీమవార్త :** మండలంలో గ్యాస్ వినియోగదారులకు కుటుంబ అవసరాలకు వంట గ్యాస్ కొరత లేకుండా చూసుకోవాలని అమరాపురం మండల తహసిల్దార్ లక్ష్మీనరసింహం సంబంధిత ఏజెన్సీలకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను వివరించారు. వంట గ్యాస్ సరఫరాలో భాగంగా బ్లాక్ లో గ్యాస్ అమ్మకూడదని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని గ్యాస్ డీలర్స్ అందరికీ గృహ వినియోగ సిలిండర్లను కొరత రాకుండా నిలువలు తగినంతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వారికి అయన తెలియజేశారు. గ్యాస్ వినియోగదారులకు ఎప్పటికప్పుడు అవసరమైన సందర్భాలలో గ్యాస్ లను సరఫరా చేయాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వ ఆధీనంలో దేవాలయాలు ఉండరాదు

- జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్




**ధర్మవరం రూరల్ మార్చి 11 (సీమవార్త):** మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని, దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్ తెలిపారు.గత 13 రోజులుగా దీక్షలు చేస్తున్న వీరికి విశేష స్పందన రావడం జరిగింది ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు రిలే నిరాహార దీక్షా 13వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పట్టణంలోని వివిధ ఆలయముల పూజారులు పాల్గొన్నారు.శ్రీ శమీనారాయణస్వామి దేవస్థానం తరపున శ్రీ కోటం పార్థసారథి, శ్రీ కోనేటి వెంకటేష్, శ్రీ కొత్తపాళ్యం హరి, శ్రీ రుద్రా మాధవ, పొట్టా మునేష్, గుడిబండ సురేష్, శ్రీ కోటం బాబు, శ్రీ మల్లక ఓం ప్రకాష్, శ్రీ గిర్రాజు పార్థ, శ్రీ పామయ్యగారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని అభినందించిన క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర



**మడకశిర మార్చి 11 సీమ వార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి కి, అభినందనలు తెలియజేసిన నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ యాదవ్. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ బాబు డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులుగా నియమితులవ్వడం మాకెంతో సంతోషాన్ని కలిగించింది. మీ నాయకత్వంలో బాలల హక్కులకు మరింత భద్రత, భరోసా లభిస్తుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ఈ పదవి ద్వారా మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి మీ సేవలు నిరంతరం కొనసాగాలని కోరుకుంటూ... మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చిత్ర శేఖర్ యాదవ్ తెలిపారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



**ఓబులదేవరచెరువు (మార్చి12)సీమవార్త:** స్థానిక మదీనా మసీదులో ముస్లిం సోదరులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ)ఫీల్డ్ ఆఫీసర్ పార్థసారథి బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలో ఉన్న మక్కా, మదీనా,జామియా (మూడు)మసీదులకు సంబంధించిన జమాత్ అందరికీ ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ విందు ఏర్పాటు చేశారు.కులం ఏదైనా అందరి దేవుడు ఒక్కడే అన్న నినాదంతో దైవకృప పొందడం ముఖ్యమని కులమతాలకు అతీతంగా 300 మందికి ఇఫ్తార్ విందు ఇవ్వడం పట్ల సదరు ఫీల్డ్ ఆఫీసర్ పై మసీదు పెద్దలు స్థానిక ప్రజలు ప్రశంసించారు.

## కస్తూరిబా బాలికల విద్యాలయంలో తరగతుల ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోండి - ప్రిన్సిపాల్ ఏ.చంద్రకళ



**ధర్మవరం రూరల్ మార్చి 11 (సీమవార్త):** పట్టణంలోని పొట్లమర్రి గ్రామంలో గల కస్తూరిబా బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) 2026-27 విద్యా సంవత్సరం గాను ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు, అదేవిధంగా ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, సెకండ్ ఇయర్ ఇంటర్ లో మిగిలి ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ ఏ. చంద్రకళ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. ఇంటర్మీడియట్లో సిఇసి గ్రూపు కలదని, తల్లిదండ్రులు లేని పిల్లలు, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, వికలాంగులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మైనారిటీ విద్యార్థులు ఎక్కువగా దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా కలదని తెలిపారు. విద్యార్థి, తల్లిదండ్రుల ఆధార్, ఫోన్ నెంబర్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, కుల ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు తో అప్లై చేసుకోవాలని తెలిపారు. మా పాఠశాలలో మంచి వసతి భోజన సదుపాయం అత్యాధునిక డిజిటల్ బోధన ఇంగ్లీష్ మీడియం నందు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల యందు నేరుగా సంప్రదించవచ్చునని తెలిపారు.

## క్రీడల్లో ప్రతిభ చాటిన శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**ధర్మవరం రూరల్ మార్చి 11 (సీమవార్త):** ఇటీవల కొత్త చెరువులోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో నేషనల్ సైన్స్ డే విజ్ఞాన వారోత్సవాల్లో పట్టణంలోని శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల సుందరయ్య నగర్ కు చెందిన విద్యార్థులు అన్ని కేటగిరీలలో మంచి ప్రతిభతో పాటు బహుమతులను కూడా పొందడం జరిగిందని హెడ్మాస్టర్ బిల్లే భాస్కరయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో 8వ తరగతికి సంబంధించి డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతిని కె తేజేశ్వర్, క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతిని ఎస్ కార్తికేయ, వ్యాసరచన పోటీల్లో మూడవ బహుమతి పి నవ్జియా, ఎలోకేషియన్ పోటీల్లో రెండవ బహుమతి సి లాస్య, ఆరవ తరగతి కి సంబంధించి ఎలోకిషన్ ఫస్ట్ ప్రైజ్ లో, ఏడవ క్లాసుకు సంబంధించి ఎ లోకేషన్ రెండవ ప్రైజ్ బి హేమంత్ బహుమతులు పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్ భాస్కరయ్యతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు రామకృష్ణ, హనుమంతులు ,హరికృష్ణ ,రామ్మోహన్, రాము, నాగమణి తదితరులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు




**మడకశిర మార్చి 11 సీమ వార్త** :రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులుగా నియమితులైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సన్మానించిన టిడిపి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, లక్ష్మీ నర్సప్ప, కృష్ణమూర్తి, నాగరాజు, నాగరాజు,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుమారస్వామి, మద్దన కొండప్ప, నరేష్ కన్నా,క్లస్టర్ ఇన్చార్జులు మంజునాథ్, బాలేపల్లి రాజు, చంద్రశేఖర్ యాదవ్, శివ కుమార్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 17వ తేదీ వరకు పొడిగింపు.

- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.




**ధర్మవరం మార్చి 11, సీమ వార్త ;** జనసేన పార్టీ ఆదేశాల మేరకు జనసేన పార్టీలో పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈనెల అనగా మార్చి 17 తేదీ వరకు పొడిగించినట్లు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాతో సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు తప్పనిసరిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో నిర్వహించి ఒక వేడుకల ముందుకు తీసుకుని వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. రాయలసీమలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం 10,000 సభ్యత్వాలు నమోదు చేయడానికి లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 40 లక్షల నుండి 50 లక్షల వరకు సభ్యత్వాలు నమోదు అయ్యే దిశగా కృషి చేయాలని వారు తెలిపారు.

## యం.టి. డబ్ల్యూ యాక్ట్ కు విరుద్ధంగా వున్న మడకశిర నుండి శ్రీశైలం బస్సు సర్వీసుపై విచారణ






**మడకశిర మార్చి 11 సీమ వార్త** :ఎంప్టీ డబ్ల్యూ యాక్ట్ కు విరుద్ధంగా మడకశిర నుండి శ్రీశైలం నడుపుతున్న బస్సు నిమిత్తం మడకశిర డిపోకు విచ్చేసిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ధర్మవరం వారి బృందం పర్యవేక్షించారు. డిపోలో యం.టి. డబ్ల్యూ యాక్ట్ కు విరుద్ధంగా నడుపుతున్న మడకశిర నుండి శ్రీశైలం సర్వీస్ గురించి తేది 07.03.2026 నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి కరియప్ప డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అనంతపురం కి ఇచ్చిన వినతిపత్రం పై విచారణ జరుపడానికి అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ బృందం బుధవారం 11-3-2026 వ తేదీ మడకశిర డిపోకు విచ్చేయడం జరిగింది. ముందుగా డిపో మేనేజర్ తో సమావేశమైన అసిస్టెంట్ కమిషనర్ తరువాత డిపో ఎన్ ఎం యు ఏ నాయకులు డ్రైవర్లు,కండక్టర్లతో చర్చించి వెళ్లారు.

ఈ విచారణలో డిపో నాయకులు కరియప్ప,ముద్దప్ప,జయసింహా, ,పురుషోత్తం గారు, డ్రైవర్లు అజీజ్ ,శబీర్ ,రాయప్ప ,ఫకృద్దీన్ ఆర్.టి.రామప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి శ్రీశైలం సర్వీసును చట్టానికి అనుగుణంగా సవరించమని తెలియచేయడం జరిగినది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**సీమ వార్త:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ వసంతాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గత 15 సంవత్సరాలుగా ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ పార్టీ ముందుకు సాగింది. ముఖ్యమంత్రి గా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేశారు. ఈ నేపథ్యంలో నేడు (గురువారం) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆదేశాలు మేరకు మడకశిర వైయస్సార్ విగ్రహం నందు గురువారం ఉదయం 10:00 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మరియు రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు మరియు వివిధ హోదాల్లో ఉన్న క్యాడర్ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి తెలిపారు.

## పాఠశాల స్థలదాత బావాజీ లక్ష్మణ్ దాస్ పేరు పెట్టండి



**అమరాపురం మార్చి 11 సీమవార్త** :మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాదాపు పది ఎకరాల స్థలాన్ని దానంగా అందించిన విద్యకు భూదాన దాత దివంగత బావాజీ లక్ష్మణ దాస్ పేరును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బావాజీ లక్ష్మన్నదాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించే విధంగా కృషి చేయాలని కడప జిల్లా విద్యాశాఖ ఆర్ జి డి కె శామ్యూల్ కు స్థలదాత కొనసాగించాలని విద్యాశాఖ కడప డివిజనల్ ఆర్జెడి శ్యాముల్ కు స్థలదాత వారసుడు డాన్స్ మాస్టర్ రవిచంద్ర వినతి అందజేశారు. అమరాపురం మండలంలో పర్యటించిన ఆర్జీడికి రవిచంద్ర వినతి అందిస్తూ మండల కేంద్రంలో దివంగత బాబాజీ లక్ష్మణ్ దాస్ ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్య కోసం కోట్లాది రూపాయల విలువగల అమరాపురం నడిబొడ్డున ఉన్న స్థలాన్ని పాఠశాల భవనాల నిర్మాణం కోసం స్థలాన్ని దానంగా అందించారని అందుకు ప్రభుత్వం పాఠశాలకు బావాజీ లక్ష్మణ దాస్ పేరును ప్రకటించి తగిన గుర్తింపు ఇవ్వాలని వారసుడు రవిచంద్ర వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్థలాన్ని పాఠశాలకు కేటాయించిన దాత కుటుంబానికి న్యాయం చేసే విషయంపై పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే ధ్యేయంగా పనిచేస్తాం.

- రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గం



**మడకశిర మార్చి 11 సీమ వార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా కాకినాడలో బుధవారం రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సత్యసాయి జిల్లా మరస నియోజకవర్గం నీలకంఠాపురం ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే ధ్యేయంగా తాము ఇప్పటికే కార్యరూపం చేయడం జరిగిందని భాగంగానే ప్రతిరోజు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నామని దాదిలోని భాగంగానే కాకినాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి తాము హాజరు కావడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని శ్రీ సందర్భంగా వారు తెలిపారు.

## గ్యాస్ గోడౌన్ తనిఖీ చేసిన తాసిల్దార్ సౌజన్య లక్ష్మి





**లేపాక్షి సిమా వార్త:** మండల వినియోగదారులకు ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్ డీలర్లు మండలంలోని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వంట గ్యాస్ సరఫరా చేసే విధంగా చూడాలని తాసిల్దార్ సౌజన్య లక్ష్మి డీలర్లకు సూచించారు. బుధవారం సాయంత్రం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానికంగా ఉన్న గ్యాస్ గోడను తాసిల్దార్ సివిస్ డిప్యూటీ తాసిల్దార్ మోహన్ నాయక్ రెవిన్యూ బృందం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మండలానికి సంబంధించిన గ్యాస్ లబ్ధిదారుల వివరాలు బుకింగ్ కొత్త కలెక్షన్ల డెలివరీ గ్యాస్ పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు, అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ వంటగ్యాస్ సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని బ్లాక్ మార్కెట్ ద్వారా విక్రయాలు జరిపి వంట లబ్ధిదారులకు అన్యాయం జరిగితే నిత్యవసరాలు చట్టం నుండి చర్యలు తీసుకోవడానికి వెనకాడమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ ని సరఫరా లో ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీలర్లు కూడా బాధ్యతగా వ్యవహరించి లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించాలని ఆమె సూచించారు..

## ఎన్ ఎం ఎస్ పరీక్షలో 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు.

- హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి.




**ధర్మవరం మార్చి 11, సీమ వార్త ;** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 3 మూడవ తేదీ (2025) జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 14 మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ విజయం సాధించిన విద్యార్థులందరికీ కూడా హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 14 మంది విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం ద్వారా స్కాలర్ షిప్ అందుతాయని తెలిపారు. అనంతరం పాఠశాల కమిటీ వారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కృతజ్ఞతలను తెలియజేశారు.

## విజ్ఞాన వారోత్సవాలలో పులమతి విద్యార్థుల ప్రతిభ




**లేపాక్షి సీమ వార్త:**పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువులో నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన వారోత్సవాలలో లేపాక్షి మండలం పులమతి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పని భూషణ్ రావు తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన విజ్ఞాన వారోత్సవాలతో పాటు పలు కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పులిమితి మండలం నుండి హర్షిత్ డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ కనబరచగా సమద్ ఎస్సై రైటింగ్ లో బహుమతులు సాధించారు. దీనిపట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థి విద్యార్థులు వారిని అభినందించారు..

## 2027 మార్చినాటికి మడకశిరలో రైలు కూతపెట్టాలి

**రైల్వే కాంట్రాక్టర్లకు మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం.**

**మడకశిరలో రైల్వే లైన్ల నిర్మాణ పనుల పరిశీలన**





**మడకశిర మార్చి 11 సీమ వార్త:** మడకశిర నియోజకవర్గంలో 2027 మార్చి నాటికి రైలు కూత వినిపించాలని, దీనికి అనుగుణంగా మడకశిర రైల్వే లైను పనులను శరవేగంగా పూర్తిచేయాలని రైల్వే కాంట్రాక్టర్లను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు , శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. రాయదుర్గం – తుమకూరు రైల్వే లైనును మడకశిరకు అనుసంధానించే ప్రక్రియ, దాని పనుల పురోగతిని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు బుధవారం ఉదయం పర్యవేక్షించారు. పనులు జరుగుతున్న తీరుపై కాంట్రాక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మడకశిర నియోజకవర్గానికి రైల్వే లైను కల అని వివరించారు. మడకశిర నియోజకవర్గ ప్రజలకు రైలును 2027 మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర రూరల్ కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

**– బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే క్రిమినల్ చర్యలు**

**– తహతాసిల్దార్ శ్రీనివాసరెడ్డి హెచ్చరిక**

**ఓబులదేవరచెరువు (మార్చ్12)సీమవార్త:** ప్రస్తుత యుద్ధ వాతావరణ అనిస్థితి కారణంగా గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఓడి చెరువులోని శ్రీ దుర్గా గ్యాస్ ఏజెన్సీ కు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధం కారణంగా భవిష్యత్తులో గ్యాస్ సరఫరా లో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున గ్యాస్ ఏజెన్సీ వారు ముందస్తుగా తగినంత నిలువ ఉంచుకొని గృహ అవసరాల గ్యాస్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తహసిల్దార్ తెలిపారు.గ్యాస్ డిమాండ్ను సాకుగా చూపి గృహ అవసరాలకు సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక ధరలకు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తాసిల్దార్ హెచ్చరించారు.గృహ అవసరాలు,ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ హాస్టళ్ళు తదితర అత్యవసరాలకు కోరిన వెంటనే గ్యాస్ సరఫరా చేయాలని పేర్కొన్నారు.గృహ వినియోగదారులు 25 రోజులకు ఒకసారి గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ఈ విషయాన్ని గ్యాస్ ఏజెన్సీ యజమానులు గుర్తించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ప్రజా సమస్యల కోసం గడపగడపకు సిపిఐ.



**పెనుకొండ మార్చి 11సీమవార్త:** ప్రజా సమస్యలపై విరివిరిగా విరాళాలు ఇచ్చి ప్రజా పోరాటాలకు తోడ్పడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి కోరారు.బుధవారం మండల కేంద్రంలో సిపిఐ విరివిరిగా విరాళాల కార్యక్రమంలో ఇంటింటికి పోయి ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటాలు అధికార కూటమి పార్టీ సూపర్ సిక్స్ లో భాగంగా ఇంటికి ఒక ఉద్యోగం ఇంట్లో ఎంతమంది ఆడపిల్లంటే అంతమందికి 1500 రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పి గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 5లక్షలు ఇస్తామని చెప్పి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోకుండా బిజెపి భజన చేస్తున్నారని వాపోయారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి 101 సంవత్సరాలు కాలములో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల కోసం కష్టజీవుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాల్లో చేస్తూ పేదలతో మమేకమైన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. సిపిఐ ప్రజా పోరాటాలకు విరివిరిగా విరాళాలు ఇచ్చి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సత్యసాయి జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నార్సిం పల్లి ఆంజనేయులు, చేనేత జిల్లా నాయకులు షీలా నారాయణస్వామి, సత్య సాయి జిల్లా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అంజనమ్మ ,ఆంజనేయులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సమావేశంలో పాల్గొన్న వైకాపా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు



**అమరాపురం మార్చి 11 సీమవార్త :** ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ శాసనసభ్యులు పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు నాయకత్వంలో బుధవారం కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి వైకాపా పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అమరాపురం మండలానికి చెందిన మడకశిర నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న పాల్గొన్నారు. ముఖ్యంగా రాష్ట్రస్థాయిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు హాజరై రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు పార్టీ విజయం కోసం ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అనేదానిపై ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వివరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన దళిత వ్యతిరేక విధానాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం యొక్క విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా బలోపేతానికి కృషి చేద్దామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఎస్సీ కాలోనిలో ఉన్న సమస్యలపై వైకాపా తరపున పోరాటం చేయడానికి సమాయత్తం కావాలని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్ బాబు తెలియజేసినట్లు నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న తెలిపారు.

# జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోగుల చక్రపాణికి ఘన సన్మానం







**జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి11 (సీమవార్త) :-** శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి సమాచార్ పత్రిక ఎడిటర్ గోగుల చక్రపాణి ని జిల్లా అక్రిడిటేషన్ మెంబర్గా నియమించిన సందర్భంగా జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పుట్టపర్తిలోని వడ్డెర్ల సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పల్లపు జయచంద్రమోహన్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు దండగల మారెప్ప, సంఘం సీనియర్ నాయకులు బయముతక శ్రీనివాసులు నాయకత్వం వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వడ్డెర కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోగుల చక్రపాణి కి పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ముఖ్యమైన వర్గమని అన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్, ఆరోగ్య భద్రత, రవాణా సౌకర్యాలు, గృహ స్థలాలు వంటి అంశాలలో జర్నలిస్టులకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

జిల్లా అక్రిడిటేషన్ మెంబర్గా గోగుల చక్రపాణి నియామకం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం తరపున జర్నలిస్టుల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సీనియర్ నాయకులు వలిపి గంగులప్ప,(ఎర్రవంక పల్లి),ఉపాధ్యక్షులు తిరుమలకొండ గంగులప్ప (నల్లమాడ),ఎం.వి.పాపన్న, (కొత్తచెరువు)దేరంగుల వెంకటరాముడు (కొత్తచెరువు), జాయింట్ సెక్రటరీ పల్లపు శ్రీరాములు (నల్లమాడ) ,మహిళా అధ్యక్షురాలు ఇడగుట్టు జయమ్మ, (ఎర్రవంకపల్లి), కార్యవర్గ సభ్యులు గొడ్డలి శ్రీరాములు ,రేపణ రామాంజనేయులు, ఒలిపి ఆదినారాయణ, కర్ణాటకనాగే పల్లి వెంకటరాముడు, కుంచపు లక్ష్మీపతి, రంగస్వామి, ఇడగుట్టు రవిశంకర్(99టీవి) మరియు కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**మడకశిర మార్చి 11:** పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కి అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఆరోగ్య సమస్య పట్ల ఆసుపత్రి లో చికిత్స తీసుకున్న ఆసుపత్రి బిల్లులను సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న 38 మందికి 17 లక్షల 35 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది, చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ సకాలంలో ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న మాకు చెక్కులు వచ్చేటట్లు చేసినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి యువ నాయకులు నారా లోకేష్ బాబు కి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి కి డబ్బులు పెట్టుకొని చితికిపోయిన ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మా కుటుంబాలకు చెక్కులు రావడం వల్ల మా కుటుంబాలు ఆర్థిక సమస్యల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచిటిగా ఒకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, కృష్ణమూర్తి, లక్ష్మీ నర్సప్ప, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా మద్దనకుంటప్ప, గణేష్, కుమారస్వామి, దాసిరెడ్డి,, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలు మిస్సింగ్ అయిన పాల్ ల్యాబ్ ట్యాబ్ లపై ఆర్ జె డి విచారణ





**అమరాపురం మార్చి 11 సీమ వార్త:** అమరాపురం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గత నాలుగు నెలల క్రితం పాల్ ల్యాబ్ ట్యాబ్ లు దాదాపు 20 మిస్సింగ్ కావడంతో కడప ఆర్జెడి కే శ్యామల్, ఏ డి వినయ్ మోహన్, డిప్యూటీ డి వైఇఓ జాన్ రెడ్డప్ప లు బుధవారం ఆదర్శ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. గత నవంబర్ నెల మొదటి వారం నందు పాఠశాల యందు 20 ట్యాబ్లు కనిపించకపోవడంతో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రియాంక స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో పాటు విద్యశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై ఆర్జెడి బుధవారం విచారణ చేయడం జరిగింది.అదేవిదంగా రికార్డులను ప్రిన్సిపాల్ కె. ప్రియాంక సమక్షంలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయి విచారణ అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా బెళగల్ ఆదర్శ పాఠశాలలో కూడా ట్యాబ్లు మిస్ అయినట్లు దీనిపైన కూడా విచారణ నిర్వహిస్తున్నట్లు ఆయన పాత్రికేయులకు తెలిపారు. అనంతరం ఆదర్శ పాఠశాల వద్ద మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతోపాటు అధికారులు విద్యార్థులతో పాటు సహపంక్తిగా భోజనం చేశారు. అన్నం సరిగా ఉడకలేదని సంబంధిత ఏజెన్సీకి సూచించడంతోపాటు భవిష్యత్తులో ఇది మరలా పునరావృతం కాకూడదని తెలియజేశారు. విద్యార్థులకు కోడిగుడ్లను పెద్ద సైజులో ఉండే వాటిని అందజేయాలని తెలిపారు. ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని కూడా పరిశీలించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి తరగతి గదులను ప్రిన్సిపాల్ అనిత సమక్షంలో పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటిస్తూ 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తమ బిడ్డల చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలను బోధన బోధనీతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ అనిత ఏపీ ఎంఎస్ ప్రిన్సిపల్ కే ప్రియాంక , వైస్ ప్రిన్సిపల్ హనుమన్న , కెజిబివి ఉపాధ్యాయురాలు జానకిదేవి పాల్గొన్నారు.


## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఎన్ 2025 కు ఎన్నికైన ఎస్. కీర్తనకు ఎన్ అభినందనల



**మడఖకశిర మార్చి 11 సీమ వార్త** మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల టి.డి.పల్లి యందు ప్రస్తుతం 8 వ తరగతి చదువుతున్న తిరుమల దేవరపల్లి తాండా గ్రామ నివాసి అయిన సాలమ్మ శంకర్ నాయక్ కుమార్తె ఎస్. కీర్తన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఎన్ ఎం ఎస్ 2025 స్కాలర్షిప్ కు ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల లో ఎస్ కీర్తనను తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న ఉపాధ్యాయులు పిఎస్ హెచ్ఎం సూర్యప్రకాష్, సి.పి. రవీంద్ర, గవ్వల రామకృష్ణ, కరణం రఘునాథరావు, పరమేశ్వర్, ముబీనా, సరిత, చైతన్య పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రాజశేఖర్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కీర్తనకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# పవన్ సేవ స్ఫూర్తితో... టిసి వరుణ్ బర్త్ డే వేడుకలు.





.....గుత్తి పట్టణంలో అట్టహాసంగా అహుడా చైర్మన్ టీసీ వరుణ్ జన్మదిన వేడుకలు.

.....స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో పేదలకు వాసగిరి మణికంఠ.

.....గుత్తి, పట్టణ మండల జనసేన నాయకుల ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ.

.....అనంత జిల్లాలో పవన్ కళ్యాణ్ ఆశయ సాధకుడిగా టిసి వరుణ్ ను అభివర్ణించిన జనసేన శ్రేణులు.

**గుత్తి మార్చి 11 సీమ వార్త:** జనసేనాని, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో జనహృదయనేత, అనంత జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడా చైర్మన్ గా టీసీ వరుణ్ జన్మదినం సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో జనసేన శ్రేణుల సమక్షంలో గుత్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ నందు నందు ఉదయం పేదలకు అల్పాహారం పంపిణీ మరియు చెరువు కట్ట శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం నందు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేసినటువంటి వ్యక్తి, సేవాతత్పరుడు టీసీ వరుణ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలకు దూరంగా, బాధ్యతలకు దగ్గరగా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు జనసేన శ్రేణులు చేస్తున్నారని, ఆ భగవంతుడి దయతో వరుణ్ గారు భవిష్యత్తులో అత్యున్నత ఉన్నత పదవులు అవరోదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు వెంకటపతి నాయుడు మండల ప్రధాన కార్యదర్శులు గోరంట్ల నాగయ్య, మిద్దె ఓబులేష్ మండల ప్రధాన కార్యదర్శి చంద్ర, వెంకటేష్, జింక హేమంత్, మురళి నాయక్, ధనంజయ, హుసేన్ భాష, గోపాల్, నాగరాజు, జయరాజ్, రవికుమార్, ధోని ముక్కల విజయ్ కుమార్, హాజీ, బాషా తదితరులు పాల్గొన్నారు.

## వెలుగమట్ల బాధితులకు అక్కడే ఇళ్లు

**ఖమ్మం :** ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ బాధితులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. కూల్చిన చోటే బాధితులకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటికే అర్హులైన బాధితులను గుర్తించిన అధికారులు నేడు పట్టాలు పంపిణీ చేయనున్నారు. మె?త్తం 412 మంది బాధితులకు పట్టాలు ఇవ్వనున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం శివారు వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం హాట్ టాపిక్గా మారిన సంగతి తెలిసిందే. అక్కడ కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా.. అవి ప్రభుత్వ భూములని పేర్కొంటూ పది రోజుల క్రితం రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. దీంతో వందల కుటుంబాలు నిరాశ్రయులుగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో అర్హులైన కుటుంబాలకు అందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు కూల్చిన చోటే బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది.ఇళ్లు నేలమట్టం చేసిన ప్రాంతాన్ని చదును చేసే పనులను మంగళవారం ప్రారంభించింది. కొద్దిరోజులుగా రెవెన్యూ అధికారులు జరిపిన సామాజిక, ఆర్థిక సర్వే ఆధారంగా అర్హులైన బాధితులను గుర్తించింది. వారికి ఇంటి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇళ్లను బుధవారం మంజూరు చేయనుంది. ఈ మేరకు నేడు ఖమ్మం కలెక్టరేట్లో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఖమ్మం నగర సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధి వినోబాభావే నగర్లోని భూదాన్ భూమిలో మె?త్తం 742 కుటుంబాలకు చెందిన ఇళ్లను ఫిబ్రవరి 24న అధికారులు జేసీబీలతో నేలమట్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా భూదాన్ భూమిని ఆక్రమించారని.. హైకోర్టు, సీసీఎల్ఏ ఆదేశాల మేరకు వాటిని తొలగించినట్లు రెవెన్యూ అధికారులు ప్రకటించారు. దీంతో ఇళ్లు కోల్పోయిన బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. 134కు పైగా కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారు అంబేద్కర్, టీటీడీసీ భవనాల్లోనే తాత్కాలికంగా తలదాచుకుంటున్నాయి.బాధితులకు న్యాయం చేయాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రజాసంఘాలు ఆందోళనకు దిగాయి. దీంతో ఈ ఇష్యూ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో ఇళ్లు కోల్పోయిన బాధితుల్లో అర్హులను గుర్తించటానికి రెవెన్యూ అధికారులు కూల్చివేత చిత్రాలు, ఆధార్, రేషన్కార్డుల ఆధారంగా వారి అడ్రస్లు సేకరించారు. ఫీల్డ్ సర్వేలో మొత్తం 412 కుటుంబాలు అర్హులుగా గుర్తించారు. ఈ మేరకు వారికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనుండగా.. ఇప్పటికే టోకెన్లు పంపిణీ చేశారు. నేడు బాధితులకు పట్టాలు పంపిణీ చేయనున్నారు.

## పశ్చిమాసియా యుద్ధంపై మోదీ కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం :** ఎన్నికల ప్రచారంలో భాగంగా కేరళలోని ఎర్నాకుళంలో పర్యటించిన ప్రధాని మోదీ పశ్చిమాసియా యుద్ధంపై మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. భారతీయులు అక్కడ చిక్కుకోవాలని కాంగ్రెస్ కాంక్షిస్తోందని.. కాంగ్రెస్ యువరాజు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.కేరళ ఎర్నాకుళం సభలో కాంగ్రెస్పై నిప్పులు చెరిగారు ప్రధాని మోదీ. పశ్చిమాసియా యుద్ధంపై మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధంతో లక్షలాదిమంది భారతీయులు చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటునట్టు తెలిపారు. భారతీయులు అక్కడ చిక్కుకోవాలని కాంగ్రెస్ కాంక్షిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు మోదీ. యుద్ధం పేరుతో తనను తిట్టడమే పనిగా కాంగ్రెస్ నేతలు పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధాన్ని కూడా కాంగ్రెస్ తన స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు .గల్ఫ్ యుద్ధం అందరికి మరో గుణపాఠం నేర్పిందన్నారు ప్రధాని మోదీ. ఇంధన రంగంలో ఆత్మనిర్భరతకు కృషి చేస్తుందన్నారు. బీజేపీకి అవకాశం ఇస్తే కేరళను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే రాహుల్గాంధీపై ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. దేశ యువతపై రాహుల్గాంధీకి ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. కేరళ యువత డ్రోన్లను తయారు చేస్తున్న విషయంపై రాహుల్గాంధీకి ఇప్పటికి కూడా అవగాహన లేదన్నారు. భారత అభివృద్ధిని చూసి కాంగ్రెస్ యువరాజు తట్టుకోలేకపోతున్నారని మిర్శించారు.

## బాలిక పై అఘాయిత్యం

**మెదక్ :** రాను రాను సమాజంలో మానవత్వం మంటగలిసిపోతుంది. ఆడుకుందామని నమ్మించి పిలిచిన ఓ కామాంధుడు.. తొమ్మిదేళ్ల బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ దారుణ ఘటన మెదక్ జిల్లా శివంపేట మండలంలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తంచేసిన గ్రామస్థులు.. ఇలాంటి నిచుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల ప్రకారం.. శివంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సర్కస్ చూడటానికి వెళ్తున్న తొమ్మిదేళ్ల బాలికను.. అదే గ్రామానికి చెందిన 20 ఏళ్ల చేగురి ఆంజనేయులు అడ్డగించాడు. పక్కింటి వాడే కదా అని ఆ చిన్నారి ఆగింది. దీంతో ఆమెతో మాటలను కలిపిన ఆంజనేయులు.. ఇద్దరం కలిసి దాగుడుమూతలు ఆడుకుందామని మభ్యపెట్టి ఆ బాలికను తన అమ్మమ్మ ఇంటి వైపు తీసుకెళ్లాడు. ఇలా ఆమెను ఎవరూ లేని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారయత్నం చేశాడు.. ఒంటిమీద ఉన్న దుస్తులు విప్పేందుకు ప్రయత్నించడంతో భయాందోళనకు గురైన ఆ చిన్నారి గట్టిగా కేకలు వేసింది. బాలిక అరుపులు విన్న స్థానికులు ఒక్కసారిగా అక్కడికి చేరుకోవడంతో.. నిందితుడు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు.వెంటనే.. అప్రమత్తమైన గ్రామస్థులు వెంటాడి ఆంజనేయులును పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.. సమాచారం అందుకున్న శివంపేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితుడు ఆంజనేయులుపై ఖూఆూా (పోక్సో) చట్టం కింద కేసు నమోదు చేశారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, సంగారెడ్డి జైలుకు తరలించనున్నట్లు ఎస్ఐ

## ముస్లింలతో ....అలిమినేని అలింగణం..!!

**కళ్యాణదుర్గం, మార్చి 11 సీమవార్త :**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా ముస్లిం, మైనార్టీ సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని ముస్లిం సోదర, సోదరీమణులకు అలాగే నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అల్లా దీవెనలతో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే అల్లా దీవెనలతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు రాయుడు నాయకత్వంలో బీటీపీ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి 114 చెరువులకు కాకుండా 143 చెరువులకు నీరందించనున్నట్లు చెప్పడం ఆనందంగా ఉందన్నారు. హార్టికల్చర్ హబ్గా ఉన్న ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించి సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇఫ్తార్ విందుకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

2007 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడంతో పాటు మహిళలకు చీరలు, రంజాన్ కానుకలు అందిస్తున్నామని చెప్పారు. తాము వ్యాపారం ప్రారంభించిన నాటి నుంచే సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

పూర్తిగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని, ఆగిపోయిన ప్రతి పనిని తిరిగి ప్రారంభించి పూర్తి చేసి కళ్యాణదుర్గం నియోజక వర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్గా మార్చుతా మని ఎమ్మెల్యే అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ఐదేళ్ల పాటు బీటీపీ ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా పేరూరు ప్రాజెక్ట్, పోలవరం వంటి అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయని విమర్శించారు. ఇప్పుడు తమపై కాంట్రాక్టర్ ఆరోపణలు చేస్తున్నవారు, అప్పట్లో అదే కాంట్రాక్టర్ ఉన్న పేరూరు ప్రాజెక్ట్ పనులు ఎందుకు ఆపేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్య పర్యటన లో “రాజు”.



**మడకశిర మార్చి 11 సీమ వార్త.**

నియోజకవర్గం పరిధిలోని రోళ్ళ మండలం లో తాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ, బుధవారం రొల్ల మండలంలోని కొడగార్లగుట్ట, హనుమంతనపల్లి, బిజీ హాళ్లి హై స్కూల్, కొడకార్లగుట్ట తాండ స్కూల్, రత్నగిరి , రంగనపల్లి, వెంకటమ్మనపల్లి, పలు గ్రామాల్లో బుధవారం ఆకస్మిక పర్యటన చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి, అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పలు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం జరిగింది. గత ఐదేళ్ల వైసీపీ నిర్లక్ష్య పాలనలో అభివృద్ధికి నోచుకోని మడకశిర.. నేడు మన కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో పయనిస్తోంది. ఈ అభివృద్ధిని ఓర్వలేని కొందరు పనిగట్టుకుని సృష్టిస్తున్న కుట్రపూరిత, అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారికి తగిన బుద్ధి చెప్పాలి.మీ సేవకుడిగా నా కార్యాలయం తలుపులు, నా మొబైల్ మీకు 24 గంటలూ అందుబాటులోనే ఉంటాయి. మీకు ఏ కష్టం వచ్చినా.. సమస్యను ఒక చిన్న మెసేజ్ ద్వారా నా దృష్టికి తీసుకురండి, తక్షణమే స్పందిస్తానని తెలియజేశారు. గ్రామాలలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను రోడ్ల పనులను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మండల కన్వీనర్లు ఈరన్న సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, మీసేవ వెంకటేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, తెలుగు యువత సీనియర్ నాయకుడు యోగానంద్, మాజీ ఎంపీపీ కృష్ణప్ప, నాయకులు పాల్గొన్నారు.


## ఆమడగూరు జడ్ పి ఎచ్ పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ.



**అమడుగూరు మార్చి 11 సీమ వార్త.:**అమడగూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2025-2026 విద్యాసంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఘనంగా సరస్వతీ పూజ జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి పేరు సంపాదించాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని మంచి భవిష్యత్తును పొందాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సూర్యనారాయణ రెడ్డి వేమనారాయణ అనితమ్మ రామాంజి ఆంజనేయులు శివశంకర రుసే శీద్ర మునియప్ప నర్సిరెడ్డి ప్రశాంతి ఊర్మిళ ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు

## కారు అదుపుతప్పి ముగ్గురికి తీవ్ర గాయాలు.





**పుట్టపర్తి మార్చి 11 సీమ వార్త.:** పుట్టపర్తి మండల పరిధిలోని వెంకట గారి పల్లి గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోవడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రయాణికులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరు వైపు నుండి పుట్టపర్తికి వస్తున్న తరుణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని, ప్రమాదంలో పుట్టపర్తికి చెందిన ఆప్టికల్స్ షాపు నిర్వాహకుడు తన కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురి అయ్యి పొలాల్లోకి దూసుకు వెళ్ళింది. వెంటనే వెనుక వైపు వస్తున్న ప్రయాణికులు పెదపల్లికి చెందిన పలువురు యువకులు వారిని కారు నుండి అతి కష్టం మీద బయటకు తీసుకువచ్చి అంబులెన్స్ సాయంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని మహిళకు తీవ్ర గాయాలు కాగా డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఒకవైపు ఎక్కువ వాలు ప్రదేశమున్న ఎలాంటి రక్షణ గోడ గాని, కడ్డీలు గాని అమర్చలేదు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం అయింది . సంఘటన స్థలాన్ని పుట్టపర్తి పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## నాడు బటన్ నొక్కేపాలన... నేడు పీక నొక్కే పాలన.

-మొదటిపేజీ తరువాయి

చేశారని మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని అందుకు నిరసనమే ఒక్క పింఛను కూడా మంజూరు కాకపోవడం, పేదలకు పక్కా గృహాలు లేకపోవడం, చేనేత కార్మికులకు ఇచ్చిన ఉచిత కరెంటు హామీ గాలికి వదిలేసారని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు మోసం చేసింది తప్ప అభివృద్ధి శూన్యమని ఆమె తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విమర్శలకుపించారు. కూటమి ప్రభుత్వ పాలన మాటలి గారడితోనే దాదాపు రెండు సంవత్సరాల పాలన పూర్తి చేస్తోందని వచ్చేస్తానికి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆమె జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో చరణ్ రెడ్డి, మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి,పట్టణ ఉపసర్పంచ్ రాజారెడ్డి, మాజీ ఎంపీపీ ఫక్రుద్దీన్, పోతుల రామకృష్ణారెడ్డి, బూదిలి శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కమ్మవారిపల్లి రంగారెడ్డి వానవోలు నారాయణ, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## “షుగర్”.. జనానికి “డర్”...!!

-మొదటిపేజీ తరువాయి

వాడే మందులు మొత్తం కొనాలంటే వేలలో ఖర్చు వస్తోంది.సామాన్యుడు ఈ మందులు కొనడం భారంగా మారి సకాలంలో మందులు వాడడం లేదు .కేంద్రప్రభుత్వం పేదలకి అనుకూలంగా మందుల ధరలు ఉండేందుకు అన్ని చోట్ల ,జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.కాగా మందుల దుకాణా దారులు ఇచ్చే కమీషన్లకు ఆశపడి డాక్టర్లు జనరిక్ మందుల దుకాణాలకు సిఫారసు చేయడం లేదు..కాగా మెడికల్ స్టార్ యాజమాన్యాల వారు కూడా జనరిక్ మందులు పనిచేయవనే దుష్ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.అందులో నిజం లేదని బయట లభించే మందుల మాదిరి జనరిక్ మందులు పనిచేస్తాయనే వాస్తవాన్ని డాక్టర్లు ధ్రువీకరించడం లేదు.వీళ్ళ స్వర్గ ప్రయోజనం కోసం ఏటా వేలాదిమంది పేద రోగులు వ్యాధిముదిరి అవసరాలను కోల్పోతున్నారు.కొందరు ఏకంగా ప్రాణాలు కోల్పోతున్నారు.కాగా

ఎలాంటి నియంత్రణ లేకపోగా మందుల దుకాణాలలో యాంటీ బయాటిక్ ( వ్యాధినిరోధక మందులు) ఇష్టారాజ్యంగా అమ్మకం చేస్తున్నారు. రోగులు సైతం డాక్టర్ల సలహా లేకుండా ఇలాంటి ప్రమాదకరం అయిన మాత్రలు వాడుతున్నారు.ఇలాంటి మందులు ఎక్కువగా వాడడం వల్ల రోగిలో తెల్లారక్త కణాలు తగ్గిపోయి వ్యాధి నిరోధక శక్తి క్షీణించి వచ్చిన వ్యాధిని తగ్గించడం డాక్టర్లకు సవాల్ గా మారే పరిస్థితి నెలకొంది.

ఈ సమస్యే పాతదే అయినా, ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్రస్థాయిలో సమస్య జటిలం అవుతోంది. దీన్ని యాంటీబయోటిక్ నిరోధకత అని పిలుస్తారు. గతంలో సులభంగా నయమయ్యే వ్యాధులు కూడా ఈ సమస్య వల్ల ఇప్పుడు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం, ఈ సమస్య ప్రపంచమంతటా వేగంగా విస్తరిస్తోంది.

మనం జబ్బులు నయం చేయడానికి వాడే యాంటీబయోటిక్ మందులు బ్యాక్టీరియాపై పనిచేయకపోవడమే యాంటీబయోటిక్ నిరోధకత. కొన్ని రకాల బ్యాక్టీరియాలు మందులను ఎదిరించే శక్తిని పెంచుకుంటాయి. దీని వల్ల సాధారణ జబ్బులు కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా టైఫాయిడ్ వంటి వ్యాధులు కూడా మందులకు లొంగని మొండిఘటంలా మారిపోతాయి.

ఈ మొండి బ్యాక్టీరియాల వల్ల ఆసుపత్రుల్లో చికిత్సలు కష్టతరంగా మారుతున్నాయి. శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్సలు వంటివి కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ( హు) హెచ్చరిక ప్రకారం, ఈ సమస్య వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది మరణిస్తున్నారు. ఈ సమస్యను ఎలా అధిగమించాలి అనే విషయంలో వైద్య నిపుణులు మల్లగుల్లాలు పడుతున్నారు. మొదటిది రోగి తప్పని సరిగా డాక్టర్ సలహా తీసుకుని మాత్రమే యాంటీబయోటిక్లను వాడాలి. పరిశుభ్రత పాటించడం చాలా అవసరం..చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహారం సరిగ్గా వండుకోవడం వంటి ప్రక్రియలతో ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.అదే విధంగా ప్రజల్లో జనరిక్ మందుల వాడకం పట్ల, వైద్య ఖర్చులు పొదుపుచేసే అవకాశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.